# ధర్మం అంటే ఏమిటి?



ఆర్వీఆర్ ప్రసాద్




ఆర్వీఆర్ ప్రసాద్

# ధర్మం అంటే ఏమిటి?

రచన : **ఆర్వీఆర్ ప్రసాద్**

ముఖచిత్రం : **అరుణ్**

ప్రథమ ముద్రణ : 2014

ప్రతులు : 500

వెల : రూ॥ 200/-

**ప్రతులకు :**
**ఆర్వీఆర్ ప్రసాద్**
డోర్. నెం. 50-53-7,
సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్
విశాఖపట్నం - 530 013
ఫోన్ : 9885109282

**ముద్రణ**
**REFLECTIONS**
డోర్ నెం. 45-37-2
జగన్నాధ పురం
అక్కయ్యపాలెం
విశాఖపట్నం - 530016
ఫోన్ : 9849240486, 9849672634

**కాపీరైట్ :** రచయిత

# అనుక్రమణిక


1. మనం సంతోషంగా వుండాలంటే ఏం చేయాలి? ................ 7
2. ప్రపంచంలో మిక్కిలి సంతోషకరమైన దేశం ....................... 9
3. భారతీయుడంటే ఎవరు? ................................................ 11
4. భారతీయుల లక్షణాలేమిటి? ......................................... 12
5. స్వధర్మాన్ని అనుసరించండి ............................................ 14
6. ఇండియన్ అంటే ఎవరు? .............................................. 16
7. ధర్మమంటే ఏమిటి? ...................................................... 18
8. భగవంతుడి పరిధి - మానవుల పరిధి ............................... 21
9. ధర్మాన్ని మనం ఎలా కాపాడగలం? ................................. 24
10. ప్రాచీన గ్రంథాలు - ధర్మ సందేశం ..................................... 26
11. మనం ధర్మాన్ని ఎలా రక్షించగలం? ................................. 30
12. ధర్మం గురించి ఎవరూ ఆలోచించట్లేదా? ........................ 37
13. ధర్మము - దైనందిక కార్యక్రమాలు ................................... 41
14. మానవుడి లక్ష్యం - అసలైన ఆనందాన్ని వెదకడం ............. 43
15. శారీరిక ధర్మం .............................................................. 51
16. ధర్మము మానవ సంబంధాలు ......................................... 59
17. ధర్మము, సంఘము ......................................................... 64
18. ధర్మము - యువత ........................................................... 75
19. ధర్మము - వైవాహిక జీవితము ........................................ 81
20. ధర్మము - న్యాయము ...................................................... 90
21. న్యాయం మానవ అవగాహన లోనిది .................................. 92
22. ధర్మము - మతము .......................................................... 94
23. భగవంతుడు - మతాలు ................................................. 111
24. ఈ సృష్టి ఎలా జరిగింది ................................................... 117
25. సృష్టి కార్యక్రమంలో సూక్ష్మాణువుల పాత్ర ........................ 135

26. మతసామరస్యం-భగవంతుడు ఆశించే ధర్మం ................ 142
27. భారతీయతత్వంలో మత స్వేచ్ఛ ........................................ 147
28. ధర్మము-కులాలు ........................................................ 153
29. సమాజ వర్గీకరణ - ప్రపంచ వ్యాపిత లక్షణం ................. 156
30. కుల దోపిడీ అధర్మం .................................................... 163
31. ప్రాచీనకాలంలో కూడ కులద్వేషం వుండేదా? .................. 170
32. భగవంతుడు మనల్ని రక్షిస్తాడా? ....................................... 177
33. భగవంతుడు కరుణామయుడే .............................................. 180
34. భగవంతుడు - విజ్ఞాన శాస్త్రం ........................................... 184
35. మన ప్రాచీన వాఙ్మయంలో విజ్ఞాన శాస్త్రాలు ..................... 192
36. మన ప్రాచీన వాఙ్మయంలో జ్ఞాన సంపద ........................... 197
37. ధర్మము - జ్యోతిష్యశాస్త్రము ............................................ 214
38. ధర్మము - రాజకీయాలు .................................................. 217
39. ధర్మము - అవినీతి ......................................................... 224
40. ధర్మము - భాష .............................................................. 237
41. మరణాంతరం జీవనం ...................................................... 244
42. పుణ్యము, పాపము .......................................................... 249
43. స్వర్గం - నరకం ............................................................... 255
44. నేటి భారతం .................................................................. 261
45. మనమేం చెయ్యాలి? ....................................................... 266

# ఉపక్రమణిక

"ధర్మో రక్షతి రక్షిత:" అన్నారు పెద్దలు. నువ్వు ధర్మాన్ని కాపాడు. అది నిన్ను కాపాడుతుంది అని అర్థం. అసలు ధర్మమంటే ఏమిటి? దాన్ని మనమెలా కాపాడగలం? అది మనల్ని ఎలా కాపాడుతుంది? ఇలాంటి సందేహాలు కొందరికి కలగవచ్చు.

ధర్మాన్ని గురించి చాలా మంది పెద్దలు ఇదివరలో చాలా వివరణలు ఇచ్చారు. ఇప్పుడు కూడా ఇస్తున్నారు. "ముఖే ముఖే సరస్వతి" అని వారిచ్చిన వివరణలు ధర్మాన్ని గురించి మనకి కొంత అవగాహన కల్పించి వుండవచ్చు. కాని ధర్మం కూడా భగవంతుడిలాగే అనంతమైనది. దానిని విశ్లేషిస్తూ వెళ్తున్న కొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తూ ఉంటాయి. ధర్మం గురించి నాక్కూడా కొన్ని ఆలోచనలు భవవత్ప్రేరణ వలన కలిగాయి. వాటిని ఇందులో పొందుపరుస్తున్నాను.

ఒక్క మాట! ఏ విషయమైనా నేను పట్టు పట్టి పరిశోధనా దృష్టితో అధ్యయనం చేయలేదు. మనలో చాలా మంది సామాన్యుల లాగే బుద్ధి పుట్టినప్పుడు వార్తాపత్రికలనో, పుస్తకాలనో చదవడం, ఉపన్యాసాలు వినడం, నాకు తోచిన విధంగా ఆలోచించడం మినహా ప్రత్యేకత లేవీ నాకు లేవు. కానీ ఇటీవల మన దేశంలో, ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు గమనిస్తూ వుంటే మనం గమ్యం లేకుండా వెళ్తున్నామా? అనే సందేహం తరచూ రాసాగింది. ఈ సందేహం నాకే కాదు ఈ ప్రపంచంలో ప్రతీ ఒక్కరికీ కలుగుతున్నది అనే అనుమానం కూడా కలుగుతోంది. ఈ సందర్భంగా గత ముప్పై సంవత్సరాలుగా నేను యధాఫలంగా విన్న విషయాలు, చదివిన విషయాలు, గమనించిన విషయాలు సమ్మేళనం చేసి నా ఆలోచనల్ని మీతో పంచుకోవాలనిపించి మీ ముందుంచుతున్నాను.

నా కంటే వయస్సులో చాలా పెద్దవారయిన ఒక వ్యక్తి మా ఇంటికి అప్పుడప్పుడు వచ్చి మీరింత నిర్లిప్తంగా వుంటారేమిటి? ఏదో ఒకటి చెయ్యొచ్చుకదా! అని ప్రేరణ చేస్తూ ఉండేవారు. కానీ నాలో నిర్లిప్తభావం అలాగే ఉండిపోయింది. వృద్ధాప్యం వలన కాబోలు కొంతకాలానికి ఆయన మా యింటికి రావడం మానేశాడు. అతని ఆవేదనని సానుభూతితో అర్థం చేసుకోగలిగినా "నేనేమిటి చెయ్యాలి? ఏమిటి చెయ్యగలను?" అన్న ప్రశ్నలు ప్రశ్నలు గానే మిగిలిపోయాయి.

నేనీ పుస్తకాన్ని రాయడానికి చాలా కష్టపడ్డాను. "కష్టపడ్డాను అంటే రాత్రీ పగలూ పుస్తకాలు చదివేసి, ఇంటర్నెట్ చూసి, ఉపన్యాసాలు విని ఈ పుస్తకం రాసాను" అని కాదు అర్థం. నాలోని నిరుత్సాహాన్ని జయించడానికే చాలా కష్టపడాల్సి వచ్చింది. ఈ

పుస్తకం చదవడానికి ఎవరైనా ఆసక్తి చూపుతారా? చదివినా విషయాలు వారికేమేనా ఉపయోగపడతాయా? ఇటువంటి ప్రశ్నలు అనుక్షణం మనస్సుని వేధించేవి.

నిజానికి ఇది పుస్తకం కాదు. ఒక ఆలోచన మాత్రమే ఏ ఆలోచనైనా ఒక పుస్తకం రూపంలో రావచ్చు. అది క్లుప్తంగా నైనా విపులంగా నైనా కావచ్చు. కాని ఆ ఆలోచనలో సమగ్రత వుంటేనే అది పుస్తకమనిపించుకుంటుంది. ఇక్కడ నా ఆలోచనలు సమగ్రమైనవి నేననుకోవడం లేదు. కాబట్టి వీటిని నేను ఆలోచనలు గానే భావిస్తున్నాను తప్ప పుస్తకంగా భావించడం లేదు.

ఈ పుస్తకం మీలో మరికొన్ని ఆలోచనలకి ప్రేరణ ఇవ్వాలని, ఈ సమాజ మనుగడకి ఏది హితమో మీరు సూచించాలని నా ఆశ. దయ చేసి మీ అమూల్యమైన అభిప్రాయాలను నా ఈ-మెయిల్ "unspokenlaymanthoughts @gmail.com" కి పంప ప్రార్థన.

విశాఖపట్నం
తేది: **26.08.2013**

భవదీయుడు
**ఆర్వీఆర్ ప్రసాద్**

## 1. మనం సంతోషంగా వుండాలంటే ఏం చేయాలి?

ఓ మిత్రుడు ఒక నాడు నా దగ్గరికి వచ్చి ఇలా అన్నాడు. “నేను ఇల్లు కట్టుకోవాలనుకుంటున్నాను” నేను యధాలాపంగా అడిగాను “ఎలాంటి ఇల్లు”? అని. “అదేం ప్రశ్న? చాల చక్కటి ఇల్లు, చాలా సదుపాయంగా వుండే ఇల్లు కట్టుకోవాలనుకుంటున్నాను”. నా మిత్రుడు సమాధానమిచ్చాడు. “మరి ఎక్కడ కట్టాలనుకుంటున్నావు”? మళ్లీ యధాలాపంగా అడిగాను నేను. “ఎక్కడేమిటి? ఈ ఊర్లో వున్న లొకాలిటీల్లో చాలా మందిదే ఎంచుకున్నాను” అంటూ గర్వంగా ఆ లోకాలిటీ పేరు చెప్పాడు నా మిత్రుడు.

ఇది కపటం లేని సత్యం!

మనందరం కూడా అతని లాగే ఆలోచిస్తాం. ఒక మంచి ఇల్లు కట్టుకోవాలనుకుంటాం. అదీ మంచి లొకాలిటీలో కట్టుకోవాలనుకుంటాం. అలా కాకుండా చుట్టూ పూరి గుడెశెలున్న స్థలంలో మీరొక పాలరాతి భవంతి నిర్మించుకున్నారనుకోండి, మీరెలాంటి అనుభూతికి లోనవుతారు? చాలా ఇబ్బంది కరంగా చాలా జుగుప్సాకరంగా ఫీలవుతారు.

ఎందుకు?

మన ఇల్లు మాత్రమే కాదు, మన చుట్టూ ప్రక్కల వారి ఇళ్లు కూడా చాలా అందంగా, ఆకర్షణీయంగా వుండాలనుకుంటాం. అలా వుంటేనే మనకి ఆనందంగా వుంటుంది. అలా వుంటేనే మనకి గర్వంగా వుంటుంది. అలా వుంటేనే మన మనస్సుకి కుదుటుగా వుంటుంది. నిబ్బరంగా వుంటుంది.

ఇదే దేవరహస్యం!

మనకి మన సొంత లక్ష్యాలుండవచ్చు. వాటిని సాధించాలనే తపన వుండవచ్చు. మనకి మన సొంత కుటుంబం, కులం, వర్గం, జాతి, దేశం, మతం, ఇంకా భాష మొదలైనవి వుండవచ్చు. వాటిని మనం ప్రేమిస్తూ వుండవచ్చు. వాటి అభివృద్ధిని కాంక్షిస్తూ వుండవచ్చు. ఇందువల్ల వచ్చే నష్టమేమీ లేదు. అయితే కావలసినదేమిటంటే ఈ తలపులతో మనం ఇతరుల అభివృద్ధిని నాశనం చేయకూడదు. మన పిల్లాడికి మొదటి ర్యాంకు రావాలనే దురాశతో అతను చదువుతున్న విద్యాసంస్థపై డబ్బు, బలం ఉపయోగించి, ఫలితాలను తారుమారు చేసి, మరొక విద్యార్థికి న్యాయబద్ధంగా రావలసిన మొదటి ర్యాంకుని తస్కరించకూడదు. మన కులం వాడు కదాని తక్కువ

నైపుణ్యం గల వ్యక్తిని ఉద్యోగానికి ఎంపిక చేసి, ఎక్కువ నైపుణ్యం గల వ్యక్తిని అనర్హుడిగా చేయడం మంచిది కాదు.

మనం బాగుండాలి
మన చుట్టూ వున్న ప్రజలంతా బాగుండాలి.
మనం సంతోషంగా వుండాలి
మన చుట్టూ వున్న ప్రజలంతా సంతోషంగా వుండాలి.
మనం సుఖంగా వుండాలి
మన చుట్టూ వున్న ప్రజలంతా సుఖంగా వుండాలి
మనం శాంతిగా జీవించాలి
మన చుట్టూ వున్న ప్రజలంతా శాంతిగా జీవించాలి.
మన ఊరు బాగుండాలి. పొరుగూరు బాగుండాలి
మన రాష్ట్రం బాగుండాలి. పొరుగు రాష్ట్రం బాగుండాలి
మన దేశం బాగుండాలి. పొరుగు దేశం బాగుండాలి.
అవునా? కాదా?
ఆలోచించండి...

## 2. ప్రపంచంలో మిక్కిలి సంతోషకరమైన దేశం

ప్రపంచంలో మిక్కిలి సంతోషకరమైన దేశం ఏది?

కొన్ని సంవత్సరాల క్రితం న్యూస్ పేపర్లలో నేను చదివాను. ప్రపంచంలో మిక్కిలి సంతోషకరమైన దేశం డెన్మార్క్ అని, ఇటీవల కాలంలో ఇంటర్నెట్‌లో కూడా ఈ విషయం ప్రకటించబడింది. ఇటీవల "రీడర్స్ డైజెస్ట్" పత్రికలో కూడా ఈ విషయం చెప్పబడింది.

మంచిది. ఇలాంటి ర్యాంకుల వేసినప్పుడు ఏదో ఒక దేశం అగ్రభాగాన నిలుస్తుంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదు.

ఇంకొక సారి వార్తల్లో నేను చదివాను. "డెన్మార్క్ లో అవినీతి చాలా తక్కువని".

ఇందులో కూడా ఆశ్చర్యం లేదు. సంతోషంగా వున్న చోట అవినీతి తక్కువగా వుంటుంది. అవినీతి లేని చోట ప్రజలు సంతోషంగా వుంటారు.

కాని నన్ను బాగా ఆకర్షించిన విషయం ఏమిటంటే కొన్ని సంవత్సరాల క్రితం ఒకానొక టెలివిజన్ ప్రసారంలో డెన్మార్క్‌లో దాదాపు సగం ఇళ్లలో వేదాలు, ఉపనిషత్తులు చదవడం కాని, బాలికలు భరతనాట్యం వంటి భారత నృత్యాలను అభ్యసించడం కాని చేస్తున్నారట!

ఎక్కడి డెన్మార్క్! ఎక్కడి భారత దేశం!

భారత దేశ సంస్కృతికి చిహ్నాలైన వేదాల్ని, నాట్యాల్ని వారు అభ్యసించడమేమిటి?

చూస్తే ఒక కారణం సబబనిపిస్తోంది.

డచ్చివారు భారత దేశానికి వచ్చిన మొదటి యూరోపియన్లలో ఒకరు, భారత దేశపు సంస్కృతి పట్ల, శాంతియుత వాతావరణం పట్ల వారు ఆకర్షితులై వుండవచ్చు.

ఈ సందర్భంగా మన భారత్‌లో స్థిరపడి ఇక్కడి సంస్కృతిని అధ్యయనం చేసి వేదాలని మరికొన్ని ప్రాచీన గ్రంథాలని ఆంగ్లంలోకి తర్జుమా చేసిన ప్రముఖ ఆంగ్లేయుడు (Ralph T.H. Griffith (1823-1906) అన్న మాటలు గుర్తుచేసుకోవాలి. "Veda throws flood of light upon the religions of all European countries before the introduction of Christianity".

ఈ విషయాల్ని సమన్వయపరిచి చూస్తే మనకోవిషయం స్ఫురిస్తుంది. వేదాలని ఉచ్చరించే నేల మీద శాంతి తాండవిస్తుంది. దీనిక్కారణం వేదాలు ప్రకృతి శక్తుల ఆరాధనకు సంబంధించినవి. ప్రకృతి శక్తులు అన్ని మతాలకూ ఒకటే. వేదాల్లో శాంతి మంత్రాలు వుంటాయి. అవి అందరి శ్రేయస్సునూ కోరుకుంటాయి. అవి ఉచ్ఛరించడం వల్ల ప్రజల్లో అవే భావాలు నాటుకుంటాయి.

అలాంటి వారు సంచరించే నేలపైన శాంతి, సౌభాగ్యాలు చోటుచేసుకుంటాయి.

మరి మనం మన భారతదేశాన్ని డెన్మార్క్‌లా చేసుకోగలమా?

ఆలోచించండి.....

## 3. భారతీయుడంటే ఎవరు?

"ఇదీ ఒక ప్రశ్నేనా?" అని కొందరికి అనిపించవచ్చు.

భారత దేశంలో నివసించే వాటిని భారతీయులంటాము. అది సరే! భారతదేశం అంటే ఏమిటి? దీనికి సమాధానం మన ప్రాచీన గ్రంధాల్లో ఉంది.

"ఉత్తరమ్ యత్ సముద్రస్య హిమద్రైశ్చైవ దక్షిణమ్
వర్షమ్ తత్ భారత నామ భారతి యత్ర సంతతి"

అని మన ప్రాచీన గ్రంధాలు చెబున్నాయి.

"సముద్రానికి ఉత్తరంగా హిమాలయాలకి దక్షిణంగా వున్న దేశాన్ని భారత దేశం అంటారు. దాని సంతతినే భారతి అంటారు. అని ఈ శ్లోకం అర్ధం.

హిందూమతం అనే ప్రస్తావన ఇక్కడ లేదు. భారతీయతకి "హిందూ మతం" అనే బ్రాండ్ నేమ్ ఎవరో పుణ్యాత్ములు ఈ సమాజాన్ని ముక్కలు చేయడానికి కనిపెట్టి వుంటారు. (గమనిక : హిందూ మతమనేది ప్రత్యేకంగా లేకపోయినా ప్రపంచప్రజల దృష్టిలో ప్రాచీన భారతీయ సంస్కృతిని హిందూమతంగా వ్యవహరిస్తున్నారు కాబట్టి, భారతీయ సంస్కృతి అనే పదానికి బదులు హిందూ మతం అనే పదమే ఈ గంధ్రంలో వాడబడింది)

భారతీయుల ధ్యేయం ఏమిటి?

ఒక మహానీయుడు శెలవిచ్చినట్టు సంస్కృతంలో "భా" అనే అక్షరం జ్ఞానాన్ని సూచిస్తుంది. "రతి" అనే పదం ఆసక్తిని సూచిస్తుంది. అంటే భారతి అనే మాటకి "జ్ఞానము నందు ఆసక్తి కలవాడు" అని అర్ధం వస్తుంది.

భారతీయుడు అనగా "జ్ఞానసముపార్జన చేయాలనే తపన కలవాడు" అని అర్ధం చేసుకోవచ్చు.

జ్ఞాన సముపార్జన వల్లే మనిషి వివేకవంతుడు, సంస్కారవంతుడు, సభ్యత కలవాడు అవుతాడు, ఇతరుల్ని ప్రశంసించ గలుగుట, వారి అభిప్రాయాలకి విలువ ఇచ్చుట, వారి ఆదర్శాలని మన్నించగలుగుట, సహనశీలత పెంచుకొనుట, సహజీవనం చేయగల్గుట చేయగలడు. ఈ సహనం, సహజీవనం వలన అతడు చివరికి ఈ విశ్వమంతా వ్యాపించి వున్న "దేముడ"నే అపురూప శక్తిని గుర్తించి తాదాత్మ్యం చెందగలుగుతాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Dharmam+Ante+Emiti](http://kinige.com/book/Dharmam+Ante+Emiti)**

* * *